# విశ్వరూప గృహలక్ష్మి

శ్రీమతి వోరుగంటి శ్యామలగారు

శ్యామల—అమ్మా! అక్కయ్యేదే?

పార్వతమ్మ—మన కంత అదృష్టమెక్కడమ్మా? ఆ భగవంతుడు నిన్ను మాకిచ్చేటప్పటికే, ఆయనకు కోపంవచ్చింది కాబోలు. అక్కవైనా చెల్లివైనా, అన్నవైనా, తమ్ముడవైనా—అన్నీ నీకు నీవే—నీకు మరెవరూ అక్కచెల్లెళ్లు అన్నదమ్ములు లేరు—మాకు నీకంటె మరొక రెవరూ లేరు.

శ్యామల—ఆ సంగతి నాకు తెలియదటే? ఇప్పుడే కాదూ, నీవు నాదగ్గర నిలుచుండగానే కాదూ, నాతో అక్కయ్య మంచంమీద కూర్చుని మాట్లాడింది?

పార్వతమ్మ—అయ్యో తల్లీ! నేను మీ అక్కయ్యనుచూడలేదే. ఆమె యెలా వుంటుందో ఓమారు చెప్పుమా? విని సంతోషిస్తాను.

శ్యామల—నేను పడుక్కున్నానా.—పడుక్కున్న కొంతసేపటికి నా పక్కలో కూర్చుని "చెల్లాయ్—చెల్లాయ్—లే అమ్మలే—నేను నీ అక్కయ్యను—నా పేరు గృహలక్ష్మి—నాపేర వుత్తరాలు వ్రాశావుకాదూ? అందుచేత నిన్ను చూచి నీతో ముచ్చట్లాడడానికి వచ్చాను. ఇంతేగాక, నేను దేశాలమ్మట, యింటింటికి వట్టినే తిరగడం లేదు. లోకహితముకోరకు సంచారం చేస్తూవున్నాను. తెలియనివాళ్లకి తెలియచేస్తాను; తెలివిమాలినవాళ్లకి తెలివికలిగేటట్టు చేస్తాను; జబ్బువాళ్లకు మందులు—అవి దొరికేస్థలాలు చెప్తాను; విచారంలోవున్నవాళ్లని నవ్విస్తాను; అలకపొందిన భార్యాభర్తల అలకపోగొడ్తాను; వంటరానివాళ్లకు వంటలు నేర్పిస్తాను; లోకవిశేషాలు అందరికీ చెప్తాను; చెడ్డపనులు ఖండిస్తాను; మంచి పనులను విని, చూచి సంతోషిస్తాను; పిల్లలను, పెద్దవాళ్లను బుద్ధిమంతులుగా చేస్తాను; అందరికీ ఆనందం కలుగజేస్తాను. నేను లేని యిల్లు యిల్లేకాదు. నన్నక్కరలేదన్నవాళ్లెవరూవుండరు" అంది. ఆమె అందం యేమిటనుకొన్నావ్! ఆమె ముఖం చూచేటప్పటికి నా కళ్లు జిగేలుమన్నాయ్. గుండ్రని ముఖం; పెద్దనుదురు; కలువరేకుల్లాంటి కళ్లు; నల్లచీమలబారులాంటి కనుబొమలు; సంపెంగపువ్వులాంటి ముక్కు; దానిమ్మగింజల్లాంటి దంతాలు; దొండపండువంటి పెదవులు; గుంటలుగల చెక్కిళ్లు; తెల్లజామిపండువంటి శరీరం; చేతిలో వీణ—చూడడానికి యెంతో ముద్దొస్తూవుందమ్మా.

పార్వతమ్మ—అయితే! సీత్తో మీ అక్కయ్య యేమయినా మాట్లాడిందా తల్లీ? వోమారు చెప్పు, నే వింటాను.

శ్యామల—మాట్లాడకేం—చెల్లాయ్! నీవు నాకు ముద్దొస్తూవున్నావంటూ నా రెండు బుగ్గలు ముద్దుపెట్టుకుంది. తర్వాత నా బొజ్జచూడు అని బొజ్జ చూపించింది. సినీమాలో తెరల్లాగ ఒకటి తర్వాత మరొకటి, మరొకటి తర్వాత మరొకటి—ఈలాగ యెన్నో చిత్రాలు కనబడ్డాయి. ఆ బొజ్జనిండా కథలే; ఆ బొజ్జనిండా ముద్దులే; ఆ బొజ్జనిండా ముచ్చట్లే; ఆ బొజ్జనిండా వినోదాలే; ఆబొజ్జనిండా అక్కలూ చెల్లెళ్ళే; ఆ బొజ్జనిండా భాషధాలే; ఆ బొజ్జనిండా కవీశ్వరులే; ఆ బొజ్జనిండా సామెతలే; ఆ బొజ్జనిండా సీతులే; ఆ బొజ్జనిండా అమృతమే; ఆ బొజ్జనిండా ఆనందమే; ఆ బొజ్జనిండా చిత్రాలే; ఆ బొజ్జనిండా ఆటపాటలే; ఒకటేమిటమ్మా—ఇదివుందీ—అదిలేదు అనకుండా అన్నీ ఆ బొజ్జలోవున్నాయి. నాలాటి పిల్లలు ఆ బొజ్జలో ఎందరో ఆడుకొంటూ వున్నారు. చెల్లాయ్! చిత్రాలు చూశావా అంటూ ఆ బొజ్జమూసి నన్ను కోరినవాళ్ల యిళ్లల్లో నేను వుంటాను; నేను లేని యిల్లు యిల్లేకాదు. నేను మీ అందరికి ఆనందం కలుగజేస్తూవుంటాను అని మళ్లీ చెప్పి, చెల్లాయ్ నీవు నన్ను మరచిపోక నాపేర ప్రతి నెలా వ్రాస్తూవుండమ్మా అందే! అమ్మా.

పార్వతి—సరేలే! మీ నాన్నగారితో చెప్పి మీ అక్కయ్యపేర కథలు వ్రాసుకోడానికి, తెల్లకాగితాలు, మంచి ఫౌంటెన్ కలం తెప్పించి యిస్తానులే. బువ్వ తిందువుగాని రా.

శ్యామల—గృహలక్ష్మి అక్కయ్యనుకూడా పిలవవు! మే మిద్దరంకలసి బువ్వ తింటాం?

## మొదటి మెట్టు

కర్లపాలెం కృష్ణరావుగారు

ఆ నికుంజాలు పెద్దలై యెరయుచుండ
నాడు, లతలట్లు లల్లుకొన్నాము మనము,
ప్రణయగీతాల కోయిలబాడుచుండ
నాదుహృదయము దోచుకొన్నావు నీవు.
ఆశుభోదయసమయాన బోసుకొనిన
ప్రేమధన మేమిజేసితో లేమ! నాడు
కొల్లగొన్నట్టి ముద్దులకుప్పలెల్ల
హృదయమునదాచుకొన్నా వెపదిలముగను.

కన్నులను దేలనై చుచుకాంత! నీవు
బడిలియాపార్శ్వభూమిని బడినయపుడు
హేళనముజేసె ననుగాంచి, యీగులాబి
సంశయంబేల? అడుగుము సత్యమేమొ?
ఈలతలెనాడు "శుభ"మని యిద్దఱికిని
సేసలను జల్లి మనల నాశీర్వదించె,
అంతసవకము లేదేమి? అతివ! నీకు
"నేనెకారణమందువా?" నేటిదశకు.